# పట్టాలు తప్పిన బండి

కప్పగంతుల మల్లికార్జునరావు



మంజుల, విజయ మంచి స్నేహితులు.

నాలుగేళ్ళు కాలేజీలో కల్సి ఒకే క్లాసు చదివేరు ఒకే హాస్టల్లో ఒకే రూములో వున్నారు ఒకే కంచంలో తినకపోయినా సాధారణంగా ఒకే మంచంమీద పడుకొనేవారు. ఒకరి చీరలు మరొకరు కట్టుకొనేవారు.

అయితే ఆ రోజుల్లో యిద్దరి మనఃప్రవృత్తుల్లో వ్యత్యాసం వుండేది.

విజయ కాలేజీకి రాణి. అన్ని కార్యకలాపాలలో మహా చొరవ చేసుకొని పాల్గొంటుండేది. ఉపన్యాసాలివ్వటంలో అందెవేసిన చెయ్యి. స్త్రీ స్వాతంత్ర్యాన్ని గురించి అతి తీవ్రమైన అభిప్రాయాలుండేవి. "నాకు పెళ్ళయితే మొగుడి ముక్కుకు తాడుగట్టి నడిపిస్తాను" అని ఎప్పుడూ అనేది తను చేసుకోబోయే మొగుడికుండాల్సిన అర్హతల్ని ఏకరువు

పెట్టి అందర్నీ నవ్వించేది. ఆమె వాగ్ధాటి, చొరవ, అభిప్రాయాలు, మగాళ్లనే కాక ఆడపిల్లల్ని కూడా అమితంగా ఆకర్షించేవి.

అలా ఆకర్షింపబడ్డ పిల్లల్లో మంజుల ముఖ్యురాలు స్వభావసిద్ధంగానే మంజుల మన్నుతిన్న పాములాంటిది. ఆరాధించటం తప్ప ఆచరించే నేర్పులేదు.

అందుకే విజయ వెలుగయితే మంజుల నీడలా వుండిపోయింది, విజయని ఒక్కక్షణం వదిలి వుండేది కాదు. విజయకూడా మంజుల ఓర్పు, సహనం, మెత్తదనం నచ్చేయి.

వాళ్ళిద్దరి అన్యోన్యాన్ని చూచి అంతా భార్యాభర్తలంటుండేవారు. విజయ భర్త మంజుల భార్య. దాన్నే మహా అదృష్టంగా భావించేది మంజుల

అయితే యిద్దరి కుటుంబ పరిస్థితులు ఒక్కటే మధ్య తరగతి మనుషులు

విజయ వూహలు, కోరికలు, కలలు, పోకడ మాత్రం లక్షాధికారుల పిల్లల్ని తలదన్నినట్లుండేవి. నాలుగేళ్ళ సాహచర్యంలో మంజుల కూడా విజయలోని ఆ లక్షణాలను బాగా వంటబట్టించుకొంది

నాలుగేళ్ళ తర్వాత చదువయి ఇళ్లకి మరలేనాడు యిద్దరి కలలూ కోరికలూ ఒక్కటే. స్త్రీ స్వేచ్ఛను గౌరవించే మగాడిని పెళ్ళిచేసుకోవాలి వాడిని తమ కనుసన్నల్లో వుంచుకోవాలి అయితే ఆ మొగుడు గొప్ప అధికారంలో వున్నవాడు, సిరిసంపదలతో తులతూగి వుండేవాడు అయికూడా వుండాలి కార్లు, బంగళాలు, బొచ్చు కుక్కలు, నౌకర్లు చాకర్లు యిత్యాది వన్నీ యివ్వగలిగినవాడై వుండాలి.

అలాటివాడు దొరికితే తప్ప పెళ్ళిళ్ళు చేసుకోమని యిద్దరూ శపథాలు చేసుకొన్నారు ఆ తర్వాత ఎవరిదోవ వారిదయింది.

*　　*　　*

కాలేజీ వదలి యింటికెళ్ళగానే విజయలక్ష్మి తన కాలేజీ ఉపన్యాసాలను కోరికల్ని, కలల్ని మర్చిపోయింది జీవితంతో అమాంతం రాజీపడిపోయింది.

ఆమె భర్త శ్రీనివాసరావు యమ్మే థర్డుక్లాసులో పాసయ్యాడు. ఆకౌంటెంట్ జనరల్ ఆఫీసులో యూడీసీ వుద్యోగం నెలలో పదహేనురోజులు కేంపులోనే వుంటాడు ఎంతటి నిదానస్థుడో అంత నిక్కచ్చి మనిషి ఒకపని చేసినా, ఒక పైసా ఖర్చు పెట్టాలన్నా తూచి తూచి చేస్తాడు పై సంపాదనల జోలికి పోడు దంభాలకుపోడు ఉన్నంతలో గుట్టుగా, గోప్యంగా, నిరాడంబరంగా సంసారాన్ని నడుపుతున్నాడు

భర్తకు తగ్గ భార్య అనిపించుకొంది విజయ వాళ్ళిద్దరి అన్యోన్యత అనురాగం చూచి యిరుగుపొరుగు వారు మురిసి పోతుంటారు ఆదర్శ సంసారం వాళ్ళది.

యిద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల చాలనుకొంది విజయ. కాని ఒక మగ పిల్లవాడు, ఆ తర్వాత మరో ఆడపిల్ల పుట్టగానే, చెప్పాపెట్టాకుండా ఆపరేషన్ చేయించుకొచ్చాడు శ్రీనివాసరావు. నవ్వుతూ భార్యతో చెప్పేడు విజయలక్ష్మి అంతకన్నా హాయిగా నవ్వి "మంచిపని చేసేరండీ ఎలాగైనా మీరు నాకన్నా తెలివితేట లున్నవారు ముగ్గురు పిల్లల్ని భరించటం కష్టం లేద్దురూ!" అంది.

ఆలా పది సంవత్సరాల పాటు జరిగేక యీ సంఘటన జరిగింది

ఆరోజు భర్త క్యాంపుకు పోతాడు అందుకని అతనికి కావల్సిన సరంజామా సర్దుతుండగా పోస్ట్‌మేన్ ఓ కవరు తెచ్చి యిచ్చి పోయాడు పదేళ్ల తర్వాత మంజుల రాసిన ఉత్తరం అది యీ మధ్య కాలంలో మంజుల వూసే మర్చిపోయింది విజయలక్ష్మి

మంజుల ఉత్తరం చదివాక విజయ మనసులో [illegible] పుట్టి బుసలు కొట్టాయి

విజయను ఆరాధించిన మంజుల యిప్పుడు ఓ పెద్ద బిజినెస్ ఎగ్జిక్యూటివ్ భార్య సిరిసంపదలతో తులతూగిపోతోంది ముచ్చటగా ముగ్గురు బిడ్డలు కలకత్తాలో ఆమె ఎన్నో మహిళా సమాజాన్ని నడపుతోందట స్త్రీ సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటున్నదిట అన్నీ రాసి చివర్లో "నీవు కన్న కలల్ని నేను కార్యరూపంలో పెట్టేనే విజ్జీ మనం చేసుకొన్న శపధాన్ని నిజం చేసేను. మరి నువ్వేం చేసేవు నాలాగే జీవితంలో విజయం సాధించావని ఆశిస్తున్నాను నా వూహ నిజమని నువ్వు రాస్తే నిన్ను చూడటానికి వస్తాను లేకపోతే నీ దగ్గరికొచ్చి నీ చాలీ చాలని యింట్లో, నీతో పాటు రిక్షాలో తిరుగుతూ వంకాయకూర, తోటకూర పప్పు కబుర్లు చెప్పుకొంటూ... అబ్బ! ఆ జీవితం వూహించలేనే డియర్—" అంటూ ముగించింది

యీ ఉత్తరం పుట్టించిన విషపు ఆలోచనల్లోనే అన్నం మాడ్చింది, పప్పులో వుప్పు మరిచింది చారులో చింతపండే వేయలేదు

అదేమిటని నవ్వుతూ అన్న శ్రీనివాసరావుపై చిరాకు పడింది. అతనేదో మాట్లాడబోతే మండిపడి ఏదేదో అంది తన దురదృష్టానికి ఏడ్చింది

యీ మంట క్రింద వున్న నిప్పేమిటో శ్రీనివాసరావుకు తెలీదుగా? తెల్సుకొనే వ్యవధీ లేకపోయింది మనస్తాపంలోనే మూటాముల్లె కట్టుకొని క్యాంపుకెళ్ళేడు

భర్త అటు వెళ్ళగానే ఓ కాగితం తీసుకొని పెద్ద ఉత్తరం రాసింది మంజులకు అది ఉత్తరం కాదు ఓ కథ. పూర్వాశ్రమంలో విజయ స్వప్నంలోని

ఊహలే అక్షరాలుగా రూపాంతరం చెందేయి

ఆ ఉత్తరాన్ని పోస్టుచేసి వచ్చాక గాని విజయ మనసులో సర్దాలు బావ లేదు అ తర్వాత రెండు రోజులకే మంజులని, మంజుల రాసిన ఉత్తరాన్ని మర్చిపోయి మామూలు జీవితంలో పడి పోయింది భర్త రాకకోసం రోజులు లెక్కపెట్టుకో సాగింది.

* * *

ఇవాళగడచి తెల్లవారేసరికి భర్త వస్తాడన్న ఆలోచన విజయను తన్మయత్వంలో ముంచింది వివశురాల్ని చేసింది.

యీలోగా భర్తకు రెండు ఉత్తరాలు రాసింది. తను చేసిన పొరపాటుకు క్షమాపణ చెప్పుకొన్నదే కాని, ఏ పరిస్థితుల్లో అలా ప్రవర్తించిందే మాత్రం చెప్పలేదు అసలు ఆ ఆలోచనే ఆమెకు అసహ్యంగా కన్పించింది

శ్రీనివాసరావు రెండు ఉత్తరాలు రాసేడు ఎందులోనూ కోపం కాని, అలకకాని లేవు ప్రేమ, ఆప్యాయతే కన్పించింది 'ఎందుకలా చేశావు?' అని సంజాయిషీ అడుగుతాడేమో నను కొంది విజయ. కాని అలా అడగక పోవటంతో సంతోషించింది. భర్త అంటే ప్రేమ, గౌరవం మరింత పెరిగింది రేపు భర్త రాగానే తనే అంతా చెప్పేసి కాళ్ళు పట్టుకొని క్షమాపణ అడగాలని నిశ్చయించుకుంది.

యిలాంటి ఆలోచనల్లో వుండగానే మంజులనుంచి టెలిగ్రాం వచ్చింది

"కుటుంబంతో సహా నేను వస్తున్నా. కార్లు తీసుకొని స్టేషనుకు రా। మాకోసం మీ బంగళాలో రెండు ఎ.సి రూములు రిజర్వు చేసివుంచు "


మంజుల టెలిగ్రాం సారాంశం యిది।

* * *

అనుకున్నట్టు మర్నాడు తెల్లవారే సరికి శ్రీనివాసులు రాలేదు. కాని మంజుల మాత్రం టిప్‌టాప్‌గా ఫస్టుక్లాసు నుంచి దిగింది భర్తకు అనుకోకుండా బిజినెస్ పని తగిలిందిట. ఢిల్లీకి వెళ్ళేడుట ఆ పని ముగించుకొని ప్లేన్‌లో పిల్లల్తోపాటు వస్తాడుంట.

"హల్లో విజయ" అంటూనే యివన్నీ ఏకరువు పెట్టేసి చక్రవర్తి వైపు చూచి "వీరేనా మిస్టర్ విజయలక్ష్మి" అంది.

చక్రవర్తి చిరునవ్వుతో నమస్కరించాడు అతడు విజయ వేలు విడిచిన తమ్ముడు, నాటకాలవాడు అలాంటి వేషాలేవేసి ఓ డబ్బున్న పిల్లకు గాలం వేసేడు మామగారి ఆస్తికి బిజినెస్‌కు వాటాదారుడయ్యాడు. ప్రస్తుతం భార్య ప్రసవానికి పుట్టింటికెళ్ళింది అందుకని చక్రవర్తి నాటకానికి అతడిల్లు రంగస్థలం అయింది. అతడు 'మిస్టర్ విజయలక్ష్మి' అయ్యాడు



కారులో కాలుపెట్టిన దగ్గర్నుంచి ఎక్కిన కారును ఏవగించుకొంటూ విజయలక్ష్మి ఎప్పుడూ విననన్నా వినని కార్లగురించి వర్ణిస్తూ చెప్పసాగింది మంజుల వినటమే విజయలక్ష్మి పనయింది

"యిదా మీ బంగళా!" అంటూ ఆశ్చర్యపోయి తేలిగ్గా కొట్టేసింది అంత మంచి చక్రవర్తి యిల్లును. యిక అక్కడినుంచి కలకత్తా తమ బంగళా మోడల్... ఢిల్లీలోని మోడల్స్...!

పోర్షన్ మర్చిపోయిన నటుడయ్యాడు చక్రవర్తి. విజయలక్ష్మికి తలనొప్పి ఎక్కువయిపోతోంది క్షణం రెస్టుకోసం కాఫీ పేరిట లోపలికెళ్ళింది

"అదేమిటి! కుక్స్, బేరర్స్, సర్వెంట్స్... ఒక్కరూ కన్పించరేం!"

"కుక్ వాళ్ళ చెల్లెలి పెళ్ళికెళ్ళేడు మిసెస్ మంజులా. ఏ క్షణంలోనైనా రావచ్చు" అంత వరకు చెప్పేక డైలాగు మార్చాలని బుద్ధిపుట్టింది. యిలాంటి డైలాగులే మరి పది చెప్తే విపరీతమైన పరిణామాలొస్తాయి నాటకం రసాభాసే. అంచేత మధ్యలోనే ఆ డైలాగ్ తుంచేసి 'పౌజ్' యిచ్చి సీరియస్‌గా ప్రారంభించాడు "డబ్బున్న నేను, మా విజయ సోషలిస్టు భావాలుకల వాళ్లం. మిసెస్ మంజులా రష్యాలో లాగా ఎవరిపనులు వారు చేసుకోటం మంచిదంటా న్నేను. అందుకే మా యింట్లో..."

ఆ డైలాగును పూర్తి చెయ్యనివ్వలేదు మంజుల మిస్టర్ విజయలక్ష్మిని మందలించింది మగవారిఅమానుషత్వం నశించాలని వుపన్యసించింది

విజయకు చక్రవర్తి నాటకం కృత్రిమ గా కన్పించింది అందులోని అ

మూగపాత్ర వేయలేక అలసిపోయింది అసహనం అగ్గిలా రాజుకొంటోంది

అప్పటికి మంజుల చర్చ విజయ పిల్లల మీదికి మళ్ళింది

"అయితే యిద్దరు పిల్లల్తోనే ఆపించారా? మా విజయ ముగ్గురు పిల్లలు విధిగా వుండాలని వాదించేది సహోజీ గ్ ఆ యిద్దర్లో మగపిల్లవాడు ఏ కారు ప్రమాదంలోనో...

విజయలక్ష్మి సహనం చచ్చి గుప్పు మనే మంటలా లేచింది "నీలాగా నాకు కార్లు లేవే నా బిడ్డలకు కారు ప్రమాదం అవుతుందన్న భయం నాకు లేదు నా భర్తనుకాని, బిడ్డల్నికానీ ఏమనా, అంటే సహించను మంజులా. గుర్తుంచుకో" అంటూ లోపలికెళ్ళిపోయింది

"ఐ పిటీ యూ విజయ రియల్లీ ఐ పిటీ యు" అంటూ స్నేహితురాలిస్థితికి తల్లడిల్లిపోతుండగా శ్రీనివాసరావు ప్రవేశించాడు. మంజుల అతడిని చూచి ఒక్కగావు కేకవేసింది "విజయ మీ కుక్ వచ్చాడే" అంది

అంతటితో వూరుకొన్నా బాగుండేది కుక్ ని తిట్టింది. విజయ మంచితనానికి జాలిపడింది విజయ మొగుడి నిరంకుశత్వాన్ని నిరసిస్తూ నానా మాటలూ అంది

అప్పుడే వచ్చిన విజయ భర్తను చూచి వులిక్కిపడింది "మంజూ ఎంత డబ్బున్నదానివైనా యింత అహంకారం పనికిరాదు యింటికొచ్చినవాళ్ళు ఎవరో తెల్సుకోకుండా మాట్లాడటమేనా మీ నాగరికత? మీరున్నారే మీ సంపాదన చెప్పుకొని కడుపునింపుకొంటారు చెప్పి మీ అతిథుల కడుపు నింపాలని ప్రయత్నిస్తారు మేము వున్నంతలో మంచిమనసుతో మర్యాద చేస్తాం ఆ మర్యాద పోగొట్టుకోకు"

యీ తడవ మంజుల విజయ కోపాన్ని అర్థం చేసుకోలేకపోయింది.

"ఏమిటే నువ్వనేది? నేను నిన్నేమన్నాను మీ కుక్ ను చీవాట్లు వేయటం కూడా తప్పా?"


"ఎవరే కుక్?"

"యింకెవరు? అతనే యిప్పుడో మరోక్షణంలోనో వస్తాడని చెప్పేవుగా"

చక్రవర్తి కలుగచేసుకొన్నాడు "అయితే యిప్పుడొచ్చినవాళ్లంతా 'కుక్' లేనా? అతను మా 'కుక్' కాదు. బంధువు మా విజయకు ఆప్తుడు-ఆత్మీయుడు"

విజయలక్ష్మి ఆలోచనకే వులిక్కిపడింది చక్రవర్తి చెప్పిన్న నాటకం రిహార్సలంతా అవాస్తవికంగా, పాత్రలన్నీ కృత్రిమంగా కన్పించాయి

"యిక ఆపరా వక్రీగా నీ నోరు నేనీ వెధవ నాటకాల్ని భరించలేను." అంటూ చక్రవర్తిని పంపించేసి భర్త




కోసం ఎదురుచూడసాగింది మంజుల. టెలిగ్రాం చెత్తబుట్టలో చోటు చేసుకుంది!

* * *

అనుకొన్నట్లు శ్రీనివాస్ తెల్లవారేసరికి వచ్చాడు. రాగానే కథంతా చెప్పుకొంది. టెలిగ్రాం చూపించింది. రైల్వే స్టేషనుకు వెళ్దామంటే వద్దని భర్తకు తలంటిపోసింది. అతని కిష్టమైనవి వండి పెట్టింది. పిల్లల్తో భర్తతో కల్సి తృప్తిగా తనూ తింది.

ఆదివారం కావటంవల్ల నలుగురూ కల్సి 'కారమ్స్' ఆడసాగారు. ఆట మంచి రసపట్టులో వుండగా "క్షమించండి సార్. నేను లోపలికి రావచ్చా?" అన్న గొంతు వినిపించింది.

నల్లగా, పొట్టిగా, బట్టతలతో, మిడిగుడ్లతో, జిడ్డోడుతున్న మొహంతో, అసహ్యమైన ఆకారం వాకిలిదగ్గర నిలబడివుంది. శ్రీనివాసరావు సాదరంగా ఆహ్వానించాడు. అతను వచ్చి కుర్చీలో కూర్చొని అందరివైపు ఒకసారి చూచాడు. చేతిగుడ్డతో మొహం తుడుచుకొన్నాడు. విజయ తెచ్చిన మంచినీళ్ళు తాగి మొదలుపెట్టేడు.

"నేను మీకు తెలియదు. నాకథ చెప్తాను వినండి. నేను రైల్వేలో, దేశంలో ఓ మూలగా ఎక్కడో, వుద్యోగం చేస్తున్నా, చదువాట్టే లేని నాకు, కొన్ని పరిస్థితుల్లో ఓ గ్రాడ్యుయేట్ అమ్మాయి భార్య అయింది. పెళ్ళి కాకముందు నాకొచ్చే కొద్దిపాటి జీతం రాళ్ళతోనే సంసారాన్ని స్వర్గం చేసుకోటానికి ఎన్నో ప్రణాళికలు వేశాను. కాని, కాపురానికి వస్తూనే నా భార్య నా వ్యూహాల్ని కాలరాచేసింది. ఆమె అలో

చనలు- కోరికలు కనీసం నేను ఆలోచించలేనంత ఎత్తున వుండేవి. అవి తీర్చటం నా శక్యం కాలేదు. దాంతో నా భార్య నాపట్ల అసహ్యాన్ని, కక్షను పెంచుకుంది సాధింపులు దెప్పిపొడుపులు !

డ్యూటీలో వున్నంతసేపు రైలింజనులో మంటలు- యింటికొస్తే నా భార్య మాటల మంటలు భరించలేక కొట్టేను. కొట్టేకొద్దీ రెచ్చిపోయేది. అలసిపోయి మనశ్శాంతికోసం తాగుడు అలవాటు చేసుకొన్నాను. యింట్లో ప్రతి అంగుళంలో దారిద్ర్యం, అశాంతి విలయ తాండవం చేస్తుంటాయి యిప్పుడు "

విజయ పట్టుకొచ్చిన కాఫీని పుచ్చుకొంటూ "నా కథ వింటుంటే నీకు కోపంగా అసహ్యంగా వుంది కదూ సిస్టర్ ?"


ఆమాట అక్షరాలా నిజం అందుకే ఆపుకోలేక అడిగేసింది. "యింతకీ మీరెవరు ? మీ కథ మాకెందుకు చెప్తున్నారు ?"

అతను కప్పు కాఫీని ఒక్క గుక్కలో ఖాళీచేసేడు "మీకే కాదు. ఉత్తరాల ద్వారా మీలాంటి వాళ్ళకెందరికో చెప్పేను ఎందుకంటే నా సంసారం లాగా ఎవరి సంసారం కాకూడదన్న ఆశతో. కాని యిప్పుడు నేనే స్వయంగా మీ దగ్గిరకొచ్చింది కేవలం కథ చెప్పటానికే కాదు నా సంసారం యిలా కావటానికి కారణమైన నీ సంసారంతో చిచ్చు పెడనామని "

భయంతో వులిక్కిపడ్డ విజయ చేతిని శ్రీనివాస్ ప్రేమగా చేతిలోకి తీసుకొన్నాడు "మీరు నిప్పుపుల్ల గీచి పడేస్తే మండిపోవటానికి మా సంసారంఅంత చేకుపాక కాదండీ మా యిద్దరిమధ్య అనుబంధం కాంక్రీటు భవనం అంత గట్టిది. సరే మీ విషాద కథ చెప్పండి చాతనైతే సహాయం చేస్తాము."

అతను పేలవంగా నవ్వేడు. కనుగొలుకుల్లో నిల్చిన చెమ్మను చేతిగుడ్డతో తుడుచుకొన్నాడు." నీకో క్షణం భయం కల్గిస్తే క్షమించు సిస్టర్. అలాఅనుకొని బయల్దేరినమాటవాస్తవం కాని నానిర్ణయం తప్పనిఇక్కడికొచ్చినక్షణంలోనేగ్రహించాను. సంసారం ఇలా కావటానికి నా భార్య స్వయంకృతాపరాధం చదువుకునే రోజుల్లో, యవ్వనపు పొంగుల్లో నువ్వు ఎన్నో కలలు గన్నావు ఆదర్శాలు వల్లెవేసేవుకానీ నువ్వు జీవితంలో రాజీపడిపోయావు. కాని ఆనాడు నీకు అణిగిమణిగి పడివుండి, నీడలాగా నీవెంట తిరిగి, నీపట్ల ఆరాధనను పెంచుకొన్న నా భార్య పెళ్లిచేసుకొన్నాక కలలు కనటం మొదలుపెట్టింది కోరికలు తీరక కొత్త పద్ధతి మొదలు పెట్టింది నీకు మొదట్లో రాసినట్టే చాలా మందికి ఉత్తరాలు రాసి కంగారుపెట్టింది "

"అంటే... మీరు. . ?"




'అవును నేను మంజుల భర్తను-" అతను లేచి సర్దుకొన్నాడు "కాదు మీ మంజుల రైల్లో తొగ్గేసుకు బ్రతికే యీ అనామకుడి భార్య యిప్పుడు నాకు డ్రైవరుగా ప్రమోషన్ వచ్చింది ఎందరో ప్రయాణీకుల్ని ప్రతినిత్యం వారి వారి గమ్యస్థానాలకు చేరుస్తున్నాను కానీ నా ప్రయాణం ప్రారంభమే కాలేదు, కాదుకూడా ఎందుకంటే నా సంసార యాత్రా రైలు ప్రారంభంలోనే పట్టాలు తప్పింది " అతను బాధగా ఆ మాటల్ని అంటూ వాకిటదాకా వెళ్లి ఆగేడు. "యిదిగో సిస్టర్ నువ్వు మంజులకి రాసిన ఉత్తరం - ఉత్తరంలో నువ్వు రాసినట్లు నీ జీవితం పంచరంగుల సిని మాలా వున్నట్లయితే తప్పక ప్రతీకారం తీర్చుకొని వుండేవాడిని కాని నీ భర్త నాకన్నా తెలివిగలవాడు ఉదారుడు నువ్వు మంజులకన్నా మేధావివి అందుకే సర్దుబాట్లను, రాజీలను సమ పాళ్లలో కల్పి జీవితపథాన్ని అనురాగం ఆప్యాయతల పునాదుల మీద కట్టుకో గలిగేరు

"అయితే సిస్టర్ నీ ఉత్తరంలో రాసిన కోరికలు లాంటివి నీ మనసులో ఏమైనా వుంటే మార్చి మసి చెయ్యి, లేకపోతే అవి నిన్ను మసి చేస్తాయి "

"యింతకీ మంజుల ఎక్కడున్న దిప్పుడు ?"

"నువ్వు చూడలేని చోట సిస్టర్ నీతో నాటకం ప్రారంభమయ్యాక దాన్ని పిచ్చాసుపత్రిలో చేర్పించా నీకు టెలిగ్రాం యిచ్చింది నేను అదికామ "

డీజెల్ యింజన్‌లా దూసుకొని నడిచి వెళ్తున్న అతనివైపు దిగ్భ్రాంతితో చూస్తుండిపోయారు ఆ దంపతులు ?